క్లుప్తంగా

నేడు ఉగాది పంచాంగ శ్రవణం

అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అమరావతిలోని అమరేశ్వరాలయంలో మంగళవారం క్రోధి నామ సంవత్సరం, ఉగాది పండగ నాడు నిర్వహించే పంచాంగ శ్రవణంలో పాల్గొనాలని ఆలయ ఈవో వేమూరి గోపినాథశర్మ భక్తులను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉదయం తొమ్మిది గంటలకు ఆలయంలో నిర్వహించే ఉగాది పంచాంగ శ్రవణంలో క్రోధి నామ సంవత్సర ఫలితాలు, గ్రహాల గమనం, వాటి ఫలితాలను ఆలయ వేద పండితులు, అర్చకులు వివరిస్తారని చెప్పారు. స్థానిక కోదండ రామాలయం, పాండురంగ స్వామి ఆలయం, హనుమద్గీతా మందిరం, శ్రీరామకృష్ణ అన్న సత్రంలో కూడా ఉగాది పండగ పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చల్లంచర్లకు సత్కారం

సత్తెనపల్లి: టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన 11వ వార్డు కౌన్సిలర్ గుజర్లపూడి సతీష్ సోమవారం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావును మర్యాద పూర్వకంగా కలిసి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ ఉన్నారు.

సుగాలి కాలనీలో ఫ్లాగ్ మార్చ్



సత్తెనపల్లి: పట్టణంలోని సుగాలి కాలనీలో సోమవారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. హెడ్ కానిస్టేబుళ్లు శంకర్, ఉదయ్‌చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

దుమ్ముతో ప్రజల అవస్థలు

కారెంపూడి: రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న జాప్యంతో కారెంపూడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్క ఇళ్లు కూడా దుమ్ము ధూళితో నిండిపోతున్నాయి. ఈ విషయమై ఆర్ అండ్ బీ అధికారులను వివరణ కోరగా సోమవారం నుంచే బీటీ లేయర్ వేయాలని కాంట్రాక్టర్ సంకల్పించారని అయితే మంగళవారం ఉగాది పండుగ కావడంతో పనులకు అంతరాయం కలుగుతుందని పనులు వాయిదా పడినట్లు చెబుతున్నారు. బుధ, గురువారాల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

‘మేమంతా సిద్ధం’ సభను జయప్రదం చేయాలి

- 24న నామినేషన్ దాఖలు చేస్తాను
- రేపు పిడుగురాళ్లలో సీఎం సభకు తరలిరావాలి
- మంత్రి అంబటి రాంబాబు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి అంబటి

రాజుపాలెం: పిడుగురాళ్ల సమీపంలో బైపాస్ వద్ద బుధవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ‘మేమంతా సిద్ధం’ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. అనంతరం 12న రాజుపాలెం నుంచి సత్తెనపల్లి మీదుగా సీఎం రోడ్డు షో ఉంటుందని తెలిపారు. మండలంలోని కొండమోడు సమీపంలోని వల్లెల గార్డెన్స్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడారు. ఈ నెల 24న సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేస్తానని తెలిపారు. సిద్ధం సభలు రాష్ట్రస్థాయిలో ఏ విధంగా ప్రభావితం చేశాయే..అదే స్థాయిలో మేమంతా సిద్ధం సభలు కూడా క్షేత్రస్థాయిలో నాయకులను రానునన్న ఎన్నికలకు సంసిద్ధం చేసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. నరసరావుపేట పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌ను, సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా తనను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి, అఖండ మెజార్టీతో గెలిపించాలని మంత్రి అంబటి అభ్యర్థించారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను చేసుకునేందుకు సహకరించాలని కోరారు. అభివృద్ధికి దోహదపడుతుందనే ఉద్దేశంతో కొండమోడును పంచాయతీ చేశామని చెప్పారు. ప్రతిపక్ష నేతల విమర్శలను వైఎస్సార్ సీపీ తరఫున నిత్యం ఖండిస్తున్నందు వల్ల తనను ఓడించేందుకు కుట్రలు పన్నుతున్నారని మంత్రి రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, పుణ్యాల రామిరెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అసత్య ఆరోపణలు

టీడీపీ చర్యలపై వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆగ్రహం



విలేకరులతో మాట్లాడుతున్న అచ్చంపేట వైఎస్సార్ సీపీ శ్రేణులు



క్రోసూరు ఎస్ఐ షఫీకి ఫిర్యాదు చేస్తున్న స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు

అచ్చంపేట: ఓటమి భయంతో టీడీపీ అండ్ కో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, వారి కుటుంబంపై అనవసర ఆరోపణలు, అసత్య ప్రేలాపన చేస్తున్నారని వైఎస్సార్ సీపీ శ్రేణులు ముక్త కంఠంతో దుయ్యబట్టారు. మండలాల వారీగా సోమవారం సమావేశాలు నిర్వహించి, టీడీపీ నాయకుల చర్యలను ఖండించారు. అచ్చంపేటలోని వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు మాట్లాడుతూ.. క్రోసూరు టీడీపీ కార్యాలయం దగ్ధమైన ఘటనలో అనవసర ఆరోపణలు చేస్తున్నారని, దానికి తగల బెట్టాల్సిన అవసరం ఎవరికొచ్చిందో, ఎవరికుందో అందరికి తెలుసునన్నారు. వచ్చే ఎన్నికల్లో నంబూరు శంకరరావు 30 వేలకు పైగా మెజార్టీతో గెలువబోతున్నారని, అలాంటి వ్యక్తికి అసలు టీడీపీ గురించి పట్టించుకోవాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. టీడీపీ వారే ఎవరూ లేని సమయంలో అక్కడే ఉండి, వాహనాలన్నింటినీ ముందస్తు ప్రణాళికలో భాగంగా పక్కన బెట్టి, తగలు పెట్టుకుని వైఎస్సార్ సీపీపై నింద వేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, వైస్ ఎంపీపీలు గంగసానిబాబు తదితరులు పాల్గొన్నారు.

అలజడి కోసమే అరాచకం

అమరావతి: ప్రశాంతంగా ఉన్న పెదకూరపాడు నియోజవర్గంలో అలజడులు సృష్టించి, టీడీపీ నాయకులు లబ్ధి పొందాలనుకోవటం దుర్మార్గమని క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి మండిపడ్డారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అభ్యర్థి నియోజకవర్గంలోకి అడుగు పెట్టగానే ధరణి కోటలోని ఆ పార్టీ కార్యాలయాన్ని తగుల బెట్టటం, మరలా ఇప్పుడు క్రోసూరులోని టీడీపీ కార్యాలయాన్ని వారే తగులబెట్టుకుని దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు ఉందన్నారు. జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు షేక్ హాష్మీ , నర్సరావుపేట పార్లమెంటు నియోజవర్గ అధికార ప్రతినిధి నండూరు కరుణకుమార్, మండల జేసీఎస్ అధ్యక్షుడు నాయుడు రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయాలు తగలబెట్టే సంస్కృతి టీడీపీ అభ్యర్థి ప్రవీణ్ నియోజకవర్గానికి వచ్చాకే మొదలైందని ఎంపీపీ మీరయ్య అన్నారు. పెదకూరపాడు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 40 ఏళ్లుగా లేని కర్యాలయాల దహన సంస్కృతికి టీడీపీ తెరలేపిందన్నారు.

పోలీసులకు వైఎస్సార్ సీపీ నేతల ఫిర్యాదు

క్రోసూరు: క్రోసూరులో గత 24 గంటలుగా జరుగుతున్న పరిణామాలపై స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ పార్టీ కార్యాలయం దగ్గర పందిరి తగలబడిన ఘటనపై టీడీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడే ప్రయత్నాలు చేయడం, రెచ్చగొట్టే విధంగా నాయకులు ప్రసంగాలు చేయడంపై ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్‌లో హౌస్ ఆఫీసర్ ఎం.షఫీకు ఫిర్యాదు అందజేశారు. టీడీపీ కార్యకర్తలు మూకుమ్మడిగా తమ నేతల ఇళ్లు, కార్యాలయాలపై దాడులకు ప్రయత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు వెలది అప్పారావు, ఎంపీపీ పెరుమాళ్లపల్లి కోటయ్య, జెడ్పీటీసీ సభ్యులు షేక్ జమీలా, పార్టీ నాయకులు షేక్ గఫూర్, జేసీఎస్ కన్వీనర్ అబ్దుల్ రహీం, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ కార్యకర్తల చేరిక



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

అమరావతి: స్థానిక జగ్జీవన్‌రామ్ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్తలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారిని పార్టీ కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కంభంపాటి ఏషయ్య, కారాసాల ప్రశాంత్, కాకుమాను బుజ్జి తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ సీఎం జగన్ ఐదేళ్లలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలు ప్రజల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై నమ్మకం పెంచాయన్నారు. ప్రభుత్వ పథకాలను, పార్టీ విధివిధానాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి, వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సూచించారు. పార్టీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, నాయకులు నిమ్మా విజయ సాగరబాబు, పలుకూరి రోశిబాబు, నంబూరు కరుణకుమార్ పాల్గొన్నారు.

వైకుంఠపురంలో ఇంటింటి ప్రచారం



వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న వసంతకుమారి

అమరావతి: మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకురాలు నంబూరు వసంతకుమారి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలు, కాపుల బజార్‌లో ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావును మరోసారి గెలిపించాలని కోరారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల పేదలకు జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చాయన్నారు. ఆమె వెంట పార్టీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, జేసీఎస్ అధ్యక్షుడు నాయుడు రాంబాబు, వైకుంఠపురం ఉప సర్పంచ్ గుబ్బా కృష్ణయ్య, పసుపులేటి శ్రీనివాసరావు, మంగిశెట్టి శ్రీనివాసరావు, మిఖేల్, రంగిశెట్టి శ్రీనివాసరావు, బాష తదితరులు పాల్గొన్నారు.

184 మంది వలంటీర్ల రాజీనామా



కమిషనర్ షమ్మికి రాజీనామా పత్రాలు అందిస్తున్న 17వ వార్డు వలంటీర్లు



ముప్పాళ్ల ఎంపీడీఓకు రాజీనామాలు అందించిన వలంటీర్లు



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న గణపవరం వలటీర్లు

సత్తెనపల్లి: తెలుగుదేశం పార్టీ నాయకులు, సానుభూతిపరుల వేధింపులు తట్టుకోలేక మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు సచివాలయ వలంటీర్లు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని 17 , 22, 8, 27, 8, 19 వార్డుల నుంచి మొత్తం 40 మంది వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మికి అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ ప్రజా సేవ కోసం తమకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వలంటీర్లుగా అవకాశం కల్పించారని చెప్పారు. శక్తి మేరకు ప్రజలకు విశేష సేవలు అందించామన్నారు. కరోనా సమయంలోనూ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా సేవలు అందించామన్నారు.

- **క్రోసూరు:** మండలంలోని పీసపాడు గ్రామ వలంటీర్లు 19 మంది సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి షాహిదాకు రాజీనామ పత్రాలు అందజేశారు.
- **బెల్లంకొండ:** స్థానిక బెల్లంకొండ గ్రామానికి చెందిన పది మంది వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో బి.వెంకటరెడ్డికి అందజేశారు.
- **రాజుపాలెం:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన 24 మంది గ్రామ వలంటీర్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ రామకృష్ణ ప్రసాద్‌కు తన రాజీనామా పత్రాలను సోమవారం అందజేశారు.
- **ముప్పాళ్ల:** మండలంలోని మాదల, ముప్పాళ్ల గ్రామాలకు చెందిన 55 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలను ఎంపీడీవో పి.శ్రీకృష్ణకు సోమవారం అందించారు. మాదల 1వ సచివాలయంలో 19, 2వ సచివాలయం పరిధిలోని 20, ముప్పాళ్ల గ్రామ సచివాలయంలో 16 మంది వలంటీర్లు ఉన్నారు.
- **నకరికల్లు:** స్థానిక నకరికల్లులోని 36మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ డి.జయణికి అందజేశారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

వైఎస్సార్ సీపీ నాయకురాలు అంబటి విజయలక్ష్మి



19వ వార్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న అంబటి విజయలక్ష్మి, మనోజ్ఞ

సత్తెనపల్లి: అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గడప గడపకు సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సతీమణి, వైఎస్సార్ సీపీ నాయకురాలు అంబటి విజయలక్ష్మి ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె పట్టణంలోని 19వ వార్డులో సోమవారం ఇంటింటికి పర్యటించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా అంబటి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉంటేనే ఇంటింటికి పింఛన్లు, సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ బాధ్యతలు చేపట్టడం ద్వారా అది సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబును, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌ను ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి, అత్యధిక మెజారీతో గెలిపించాలని అభ్యర్థించారు. మంత్రి రాంబాబు తనయ అంబటి మనోజ్ఞ, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ, వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, 19, 20 వార్డుల కౌన్సిలర్లు అవ్వారు శ్రీనివాసరావు, కూకుట్ల లక్ష్మి, కో–ఆప్షన్ మెంబర్లు తుమ్మల లక్ష్మీసుజాత, కొణతం స్వాతీ, నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, ఉల్లంగుల ప్రసాద్ బాబు, హుస్సేన్ మేస్త్రీ, మహిళలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కలిగి ఉంటే చర్యలు తప్పవు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకట రమణ

గురజాల : అక్రమ మద్యం కలిగి ఉంటే ఎంతటి వారైనా చర్యలు తప్పవని (సెబ్)ఎక్సైజ్ సీఐ వెంకట రమణ సూచించారు. స్థానిక సెబ్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ నరసరావుపేట వారి ఆదేశాల మేరకు అందిన సమాచారం మేరకు దాచేపల్లి మండలంలోని భట్రుపాలెం గ్రామంలో బాణావత్ సూజాత అనే మహిళకు 375 మిల్లీ లీటర్లు గల 48 బాటిళ్లు, 180 మిల్లీ లీటర్లు గల 48 బాటిళ్లు ఇస్తుండగా దాడులు నిర్వహించారు. పోలీస్ వారిని చూసి ద్విచక్రవాహనం, మద్యం బాటిళ్లు అక్కడే వదిలిపెట్టి పరారయ్యాడు. మహిళ బాణావత్ సూజాతను అరెస్టు చేసి విచారించగా విచారణలో తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం తలమేట్ తండాకు చెందిన భూక్యా శివనాయక్‌గా తేలినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని నాటుసారా, తెలంగాణ మద్యం కలిగిన వారిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఎవరి వద్దనైనా అక్రమంగా నాటుసారా, తెలంగాణ మద్యం కలిగి ఉంటే 8555966363 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

కత్తితో అత్తను పొడిచిన అల్లుడు



చికిత్స పొందుతున్న ఫైజున్నీసా

పిడుగురాళ్ల: భార్యాభర్తల మధ్య గొడవ నేపథ్యంలో భార్యను కత్తితో పొడవబోతుండగా అడ్డొచ్చిన అత్త కడుపులో అల్లుడు పొడిచిన ఘటన పిడుగురాళ్ల పట్టణంలోని రైల్వే స్టేషన్‌రోడ్డులో సోమవారం జరిగింది. వివరాల మేరకు... పట్టణానికి చెందిన ఓ ప్రైవేటు స్కూల్‌లో కరాటే మాస్టర్‌గా పని చేస్తున్న సయ్యద్ మసూద్‌కు పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కట్టెల అడితి సెంటర్‌లో నివాసం ఉండే సాదిదతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు. మగ పిల్లవాడు కావాలని మరో వివాహం చేసుకుంటానని మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని భార్య తెలియజేసింది. ఈ క్రమంలోనే 10 రోజుల క్రితం సాదిద, సాదిద తల్లిదండ్రులు ఫైజున్నీసా, బాజీలు, బంధువులు మసూద్ ఇంటి వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో భార్యభర్తలను కలిపారు. అయితే భర్త మసూద్ ప్రవర్తనలో మార్పు రాకపోయేసరికి సాదిద తల్లిదండ్రులకు తెలియజేసింది. ఈ క్రమంలో అత్తమామలు ఫైజున్నీసా, బాజీలు వచ్చి ప్రశ్నించగా నా ఇంటి వద్దకు ఎందుకు వచ్చారని గొడవ పడ్డాడు. దీంతో భార్యపై కత్తితో దాడి చేయబోతుండగా అత్త ఫైజున్నీసా అడ్డు రావటంతో కడుపులో కత్తితో పొడిచాడు. వెంటనే ఫైజున్నీసాను పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయమై పట్టణ సీఐను వివరణ కోరగా ఇంత వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో ఇఫ్తార్ విందు



ముస్లిం సోదరులతో నమాజులో పాల్గొన్న మంత్రి అంబటి రాంబాబు

నకరికల్లు: రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఖర్జూర పండు తినిపించి రోజా విరమింపజేశారు. మగ్‌రీబ్ నమాజులో పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దల దువాలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మండలంలోని ముస్లింలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, చిట్టా విజయభాస్కరరెడ్డి, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్ కుమార్‌రెడ్డి దూదేకుల హుస్సేన్‌బి బాషా, డాక్టర్ షేక్ హుస్సేన్, లాల్‌బాషా, షేక్.నన్నేసా, ముప్పాళ్ల మస్తాన్‌వలి, షేక్.దావూద్, మౌలానా రషీద్, బీజాపూర్ బాజి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శంకరరావు



లేమల్లెలో ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరరావు

అమరావతి: మండల పరిధిలోని లేమల్లె, ఎండ్రాయి గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. అల్లా దయతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

గుడిపాడులో..

క్రోసూరు: మండలంలోని గుడిపాడు, అనంతవరం గ్రామాల్లో ముస్లిం సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరయ్యారు. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.